కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

• కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి



నందిపేట్‌లో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తదితరులు

నందిపేట్ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ అభ్యర్థి టి జీవన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నందిపేట కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కోరారు. అనంతరం రాజనగర్ ప్రాంతంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, మహిపాల్, ఇంద్రుడు, సాయిరెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు

వ్యవసాయంలో అంకాపూర్‌కు ప్రత్యేకత ఉంది

పెర్కిట్ : వ్యవసాయంలో అంకాపూర్‌కు రాష్ట్రంలోనే ప్రత్యేకత ఉందని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో సోమవారం రైతులతో మాట ముచ్చట కార్యక్రమం నిర్వహించారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ నాయకుడని రెండు సార్లు కేసీఆర్‌కు అధికారం అప్పగిస్తే ప్రజల ఆకాంక్షలు నెరవేర్చ లేదని విమర్శించారు. మోదీ 2014లో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి పెట్టుబడి రెట్టింపు చేశారన్నారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం ఆరబోసుకోవడానికి ప్లాట్ ఫాంలు, డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేయాలని జీవన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్లాట్ ఫాంలు ఏర్పాటు చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, వినయ్ రెడ్డి, మార చంద్రమోహన్, మార గంగారెడ్డి, సుర్బిర్యాల్ జీవన్‌రెడ్డి, ఎంపీపీ నర్సయ్య, జీవన్ పాల్గొన్నారు.

పునరావాస గ్రామాలను అభివృద్ధి చేస్తాం

డొంకేశ్వర్/పెర్కిట్ : తనను గెలిపిస్తే ఎస్సారెస్పీలో ముంపునకు గురై పునరావాసం ఏర్పాటు చేసుకున్న గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి డొంకేశ్వర్, ఆలూర్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి అక్కడ మృతి చెందిన కార్మికులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. డొంకేశ్వర్ మండలంలో ఎత్తిపోత పథకాలను నిర్మించిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, నాయకులు ముక్కెర విజయ్, భూమేశ్‌రెడ్డి, దేగాం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేగాంలో జీవన్‌రెడ్డి ప్రచారం



పెర్కిట్(ఆర్మూర్) : లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కోరారు. ఆలూర్ మండలం దేగాం గ్రామంలో సోమవారం ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇట్టెడి లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ గెలుపు ఖాయం'



నవీపేట : నిజామాబాద్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు ఖాయమని జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు ధీమా వ్యక్తం చేశారు. నవీపేటలో సోమవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నాయకులు నర్సింగ్‌రావు, అబ్బన్న, లోకం నర్సయ్య, గంగాధర్‌గౌడ్, పోసాని, అంజలి, షకీల్, సంజీవ్ కుమార్, అర్జున్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ విఫలం

బోధన్ : ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు అన్నారు. సోమవారం పట్టణంలో పార్టీ డివిజన్ నాయకులతో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. శంకర్ గౌడ్, యేశాల గంగాధర్, కుమార స్వామి, నన్నేసాబ్ పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం పోరాడుతాం



బోధన్ : మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రతినిధి దాల్‌మల్క పోశెట్టి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో మేడే పోస్టర్లను కార్మికులు, సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. సురేష్, మక్కయ్య, ప్రకాష్, కనకవ్వ, శ్రావణ్, అంజయ్య, మహేష్, బాబు, సత్యం, శంకర్, గోపాల్ పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని శ్రామిక నగర్‌లో గల ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సోమవారం మే డే పోస్టర్లను ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసు, సూర్య శివాజీ, మగ్గం పటేల్, శివకుమార్, కాజాపటేల్, సూరిబాబు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో అడ్మిషన్లు

మాక్లూర్ : అంగన్‌వాడీల్లో అడ్మిషన్లు ప్రారంభించినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునిత తెలిపారు. సోమవారం కల్లేడి అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె మాట్లాడారు. రెండున్నర ఏళ్ల నుంచి నాలుగున్నర ఏళ్లలోపు పిల్లలను చేర్చుకుంటామన్నారు. అంగన్‌వాడీలు పద్మ, అంజమ్మ, సరోజ పాల్గొన్నారు.

అబద్ధాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

• ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



కోమన్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్ : అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. వేల్పూర్ మండలం వెంకటాపూర్, కోమన్‌పల్లి, కుకునూర్ గ్రామాలలో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ తరపున సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలను వివరించారు. ఎంపీపీ బీమ జమున, వైస్ ఎంపీపీ బోజపల్లి సురేష్, దొనికెర నవీన్, పత్రి రాజేశ్వర్ ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం





కోనాసముందర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కిసాన్‌నగర్‌లో..



ఏఆర్‌పీ క్యాంప్ గ్రామంలో..

కమ్మర్‌పల్లి : కేంద్రంలో కాంగ్రెస్ గెలిస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్‌యాదవ్ అన్నారు. కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్, నర్సాపూర్, ఇనాయత్ నగర్ గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్న చోట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీనేనని గుర్తు చేశారు. పడిగల ప్రవీణ్, జైడీ శ్రీనివాస్, బొర్రన్న, రాము, గంగాధర్ యాదవ్. మకిలీ అనిల్, రాములు నాయక్ పాల్గొన్నారు.

ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్ర

రెంజల్ : ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని కాంగ్రెస్ కో ఆర్డినేటర్ మెగావత్ సరిదాస్ ఆరోపించారు. మండలంలోని దండిగుట్ట, వీరన్నగుట్టతండా, కూనేపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

'కాంగ్రెస్ అత్యధిక సీట్లు సాధిస్తుంది'

బోధన్‌టౌన్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలుస్తుందని డీసీసీ డెలిగేట్ గంగశంకర్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని 1 వార్డు ఆచన్‌పల్లిలో ప్రచారం నిర్వహించారు. పాషా మోయినొద్దీన్, పాల్, నాగేశ్వర్‌రావు, ఖలీం, భద్రరావు, ఎల్లయ్య, బంటు సాయిలు, దాము, రామకృష్ణ, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఉమ్మడి బాల్కొండ మండలంలో..

బాల్కొండ : బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. ఉపాధి హామీ కూలీలు పని చేసే చోటకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను గురించి వివరించారు. ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు వెంకటేశ్, ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి మండలంలో..

ఎడపల్లి : మండలంలోని అంబెం (వై), ఏఆర్పీ క్యాంప్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. మండలాధ్యక్షుడు పులి శ్రీనివాస్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజిత యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగం, గంగాప్రసాద్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన బీజేపీ



మాట్లాడుతున్న రైతు నాయకుడు ప్రభాకర్

ఆర్మూర్ : హామీలు నెరవేర్చకుండా రైతులను మోసం చేస్తున్న బీజేపీని ఓడించాలని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్లు వి ప్రభాకర్, మంథని గంగారాం, అన్వేష్‌రెడ్డి, యాదాగౌడ్ అన్నారు. పెర్కిట్‌లోని ఎమ్మార్ గార్డెన్‌లో రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. రైతు నాయకుడు లింగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కమిటీ ప్రతినిధులు మాట్లాడారు. పసుపు బోర్డును ఎక్కడ ఏర్పాటు చేస్తారో గెజిట్‌లో పొందుపర్చకుండా మరో మారు రైతులను మోసం చేయడానికి ధర్మపురి అర్వింద్ యత్నిస్తున్నారని ఆరోపించారు. అనంతరం బీజేపీని ఓడించాలంటూ రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో దేవారం, తిరుపతిరెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాస్, జలందరి వెంకటేష్ గౌడ్, దేవేందర్ గౌడ్, మోహన్‌రెడ్డి, సారా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్న మోదీ



ఆలూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

పెర్కిట్ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశాన్ని అగ్రగామిగా నిలుపుతున్నారని ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన ఉపాధి హామీ కూలీలతో సమావేశమయ్యారు. బీజేపీ మరోసారి అధికారంలోకి రావడానికి నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి అర్వింద్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామంలో గడప గడపకు స్టిక్కర్లను అతికించారు. బీజేపీ ఆలూర్ మండలాధ్యక్షుడు కొత్తూరు గిరీష్, అందాపూర్ రాజేశ్, అరుణ్ కుమార్, హరీష్, నాగేందర్, మల్లయ్య, సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే బీజేపీ లక్ష్యం



నవీపేటలో మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి



ఆర్మూర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

నవీపేట: పేదల అభ్యున్నతే బీజేపీ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నవీపేట మండల కేంద్రంతో పాటు అభంగపట్నం, అబ్బాపూర్(ఎం), అనంతగిరి, మహంతం గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను కలిసి ఎంపీ ఎన్నికలలో బీజేపీని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం నవీపేటలో విలేకరుతో మాట్లాడారు. శ్రీధర్, ద్యాగసరిన్, శ్రీనివాస్‌గౌడ్, ఆనంద్, రాజేంద్ర కుమార్‌గౌడ్, రాజశేఖర్, రాము, భూషణ్, సుదర్శన్, రమణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

మోదీని మరోసారి ప్రధాని చేయాలి

ఆర్మూర్‌టౌన్: ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు వేసి మోదీని మూడోసారి ప్రధాని చేద్దామని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి అన్నారు. పట్టణంలోని 16వ వార్డులో బీజేపీ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పోల్కం వేణు, కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోటగిరిలో..

రుద్రూర్ : కోటగిరి మండల కేంద్రంలో సోమవారం బీజేపీ మండలాధ్యక్షుడు ఏముల నవీన్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. మామిడి శ్రీనివాస్, సాయిలు, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చేరికలు..

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..



మోర్తాడ్ : మండలంలోని వడ్యాట్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ వైస్ ఎంపీపీ సదానందం గౌడ్, మాజీ సర్పంచ్ పోషన్న, పెండెం శ్రీనివాస్, డాక్టర్ రాములు, డాక్టర్ రమేష్, ముత్యాల శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

భీమ్‌గల్ : మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన పలువురు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. సునీల్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మున్నూరు కాపు సంఘాల ప్రతినిధులు

ఆర్మూర్: ఆర్మూర్‌కు చెందిన పలువురు మున్నూరు కాపు సంఘాల ప్రతినిధులు సోమవారం ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఐదు పంతల అధ్యక్షులు దొడ్ల గోపాల్, దోమ కొండ రాజు, నల్ల లింగన్న, చిట్టి శ్రీనివాస్, గుమ్ముల శ్రీనివాస్, సిద్ధాపురం లింగన్న, మల్యాల నర్సారెడ్డి, సురేశ్ ఉన్నారు.

డొంకేశ్వర్ మండల నాయకులు..

డొంకేశ్వర్: డొంకేశ్వర్ మండలానికి చెందిన పలువురు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. డొంకేశ్వర్ సొసైటీ చైర్మన్ భరత్‌రాజ్ రెడ్డి, లిఫ్ట్ చైర్మన్ నర్సారెడ్డి, దత్తాపూర్ లిఫ్ట్ చైర్మన్ సుంకరి బొర్రన్న, సిర్పూర్ మాజీ ఉప సర్పంచ్ ప్రదీప్, మైనార్టీ యూత్, బ్రదర్స్ యూత్ సభ్యులు ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు.

బీజేపీలోకి కొత్తపల్లి మాజీ సర్పంచ్..

మాక్లూర్ : మండలంలోని కొత్తపల్లి మాజీ సర్పంచ్ వేములపల్లి సుబ్బారావు సోమవారం ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి స్వగృహంలో బీజేపీలో చేరారు. గ్రామానికి చెందిన మరో 10 మంది బీజేపీలో చేరారు.

బీజేపీలోకి దళిత నాయకులు..

వర్ని : మండలంలోని శ్రీనగర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి దళిత సంఘం నాయకులు సోమవారం బీజేపీలో చేరారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొరబాబు పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు.

లయన్స్ చైర్మన్లకు సన్మానం



రీజియన్, జోన్ చైర్మన్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ సభ్యులు

ఆర్మూర్‌టౌన్ : లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన రాజేశ్, జోన్ చైర్మన్ చేపూర్ గణేశ్‌ను సోమవారం పట్టణంలో లయన్స్ క్లబ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో సన్మానించారు. రీజియన్ చైర్మన్ రాజేశ్ మాట్లాడుతూ.. ఎలెక్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ (2024–2025) పాంపట్టి నాగేష్ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను రీజియన్ పరిధిలో జోన్ చైర్మన్, క్లబ్ సభ్యుల సహాయంతో నిర్వర్తిస్తామన్నారు. లయన్స్ గ్రీన్ సేవలు మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ అధ్యక్షుడు గుజరాతీ గంగప్రకాష్, అల్జాపూర్ రాజేష్, గుజరాతీ నివేదన్, ఆకుల రాజు, పోల్కం వేణు, దాచేపల్లి సంతోష్, దొండి సాయికృష్ణ, నసీరుద్దీన్, పాంపట్టి అశోక్ పాల్గొన్నారు.

రైతుల పేరిట వెలిసిన ఫ్లెక్సీలు



రెంజల్ : బందర్ల రోడ్డు ఆగిపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కారణమంటూ రెంజల్‌లో రైతుల పేరిట ఫ్లెక్సీలు వెలిశాయి. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మంగళవారం పర్యటించనున్న నేపథ్యంలో సోమవారం గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రెంజల్ నుంచి ఎడపల్లి మండలం బ్రహ్మణపల్లి వరకు బందర్ల, మానపురం రోడ్డు కోసం గతంలో రైతులు దీక్షలు చేపట్టారు. దీంతో మాజీ ఎమ్మెల్యే షకీల్ రూ.3.45 కోట్లను మంజూరు చేయించారు. అధికారులు కొంత మేరకు పనులు చేపట్టి నిలిపివేశారు. పనులు ఆగిపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఆరోపిస్తూ గ్రామంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కాగా పోలీసుల సహకారంతో జీపీ సిబ్బంది ఆ ఫ్లెక్సీలను తొలగించారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	మంజుమ్మల్ బాయ్స్ – 12.30 టిల్లు స్క్వేర్ – 3.35, ది ఫ్యామిలీ స్టార్ – 6.35 కొంచెం హాట్‌కే (తెలుగు) – 10.00
స్క్రీన్-2 –	టిల్లు స్క్వేర్ – 12.20, 6.45, 9.45 ది ఫ్యామిలీ స్టార్ – 3.20
స్క్రీన్-3 –	రత్నం (తెలుగు)– 11.30, 2.45, 6.00, 9.15
స్క్రీన్-4 –	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)– 12.35, 3.30, 6.35, 9.30

క్లుప్తంగా

ఘనంగా నృత్య దినోత్సవం



పెర్కిట్: మామిడిపల్లి నటరాజ నృత్యానికేతన్‌లో సోమవారం అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు శాస్త్రీయ నృత్యాలతో అలరించారు. నాట్య గురువు బాశెట్టి మృణాళిని పాల్గొన్నారు.

రాయకూర్‌లో వైద్య శిబిరం



రుద్రూర్ : మండలంలోని రాయకూర్‌లో సోమవారం రుద్రూర్ లయన్స్ క్లబ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజలకు పరీక్షలు చేసి మందులు అందజేశారు. కళాశాల అసోసియేట్ డీన్ కల్పన, ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు సమీన్, సాయిప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్యాంసుందర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా మోదీ పాలన

బోధన్ : కేంద్రంలో మోదీ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగిస్తున్నారని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేశ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయొద్దని ప్రజలను కోరారు. సోమవారం బోధన్‌లో ఆయన మాట్లాడారు. నాయకులు పడాల శంకర్, సుల్తాన్ సాయిలు, నాగమణి, సీతారం, పోశెట్టి, బాలయ్య, లక్ష్మణ్, శంకర్, అరుణ పాల్గొన్నారు.

రేపటి నుంచి కిడ్స్ సమ్మర్ క్యాంప్


బోధన్ : బోధన్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో మే 1 నుంచి 10 వరకు కిడ్స్ సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నారు. పట్టణంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్‌కు ఎదురుగా ఉన్న ఇస్కాన్ భక్తి కేంద్రంలో క్యాంప్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. 7 నుంచి 15 ఏళ్ల బాల బాలికలకు క్యాంప్‌లో ప్రవేశం ఉందని కేంద్రం నిర్వాహకులు అశోక్ ఆత్మా నిసాయి దాస్, కేశవ్ కరుణానిధి దాస్ సోమవారం తెలిపారు, యోగా, శ్లోక పఠనం, మెడిటేషన్, నైతిక విలువల విద్య, నృత్యం, ఆయుర్వేదిక్ జీవన శైలి అంశాల్లో శిక్షణ ఉంటుందని వివరించారు. ప్రవేశ రుసుం రూ.1,800 ఉంటుందని వివరాలకు 9972100083, 9652564284 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



కమ్మర్‌పల్లి : నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను రాజ్యసభ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన రెంజెర్ల శ్యామ్ సుందర్, రెంజెర్ల వసంత కుటుంబ సభ్యులను కమ్మర్‌పల్లిలో పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. నాయకులు గోపిడి లింగారెడ్డి, గడ్డం స్వామి, కుంట ప్రతాప్‌రెడ్డి, అహ్మద్ హుస్సేన్, బద్దం రాజేశ్వర్, హాల్దే శ్రీను, చింత గణేష్ ఉన్నారు.

బుద్దె రాజేశ్వర్ ప్రజాసేవకుడు



బోధన్ : సీనియర్ నాయకుడు బుద్దె రాజేశ్వర్ ప్రజా సేవకుడని, గ్రామ అభివృద్ధిలో ఆయన కృషి మరువలేనిదని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు అన్నారు. సాలూరకు చెందిన బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త సీనియర్ నాయకుడు రాజేశ్వర్ ఇటీవల గుండె పోటుతో మరణించారు. సోమవారం రాజేశ్వర్ నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను మండవ పరామర్శించారు.

పాఠశాలలో చోరీ

బాల్కొండ: ముప్కాల్ ఉన్నత పాఠశాలలో చోరీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 24న పాఠశాల ముగించుకుని ఉపాధ్యాయులు గదులకు తాళాలు వేసి వెళ్లారు. పని పడటంతో సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చి చూడగా తాళాలు పగుల గొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా అంప్లిఫైర్, రెండు బాక్సులు ఎత్తికెళ్లినట్లు గుర్తించారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జిల్లా కన్వీనర్‌కు సన్మానం

నందిపేట్: చేతి వృత్తుల సంఘం జిల్లా కన్వీనర్‌గా నియమితులైన లక్కంపల్లి సాగర్‌ను బీజేపీ నాయకులు సోమవారం సన్మానించారు. భూతం సాయిరెడ్డి, పటేల్ రాజు, సూది సాయికుమార్, వెల్మల్ నరేందర్, పెయింటర్ రాజు పాల్గొన్నారు

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్‌లోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యాలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నందీశ్వర మహరాజు ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పల్లకీ సేవ నిర్వహించారు. భజన మండలి ఆధ్వర్యంలో భక్తి భజన కార్యక్రమాలు నిర్వహించారు. బి సుమన్, పీసీ గంగారెడ్డి, మల్లయ్య, కొంతం మంజుల మురళి, సతీష్, ప్రశాంత్‌గౌడ్, బోండ్ల ఆనంద్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..



సనాతన వీరశైవ ధర్మాన్ని ఆచరించాలి

బోధన్ : సనాతన వీరశైవ ధర్మాన్ని ఆచరించాలని కొలాస్ మఠాధిపతి మల్లికార్జున్ శివాచార్య మహరాజ్ అన్నారు. వీరశైవులు నుదుట విభూతి, మెడలో రుద్రాక్షమాల, ఇష్టలింగం ధరించాలని సూచించారు. సాలూరలోని రాచన్య మందిరం వద్ద వీరశైవ లింగాయత్ సమాజ్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అఖండ శివ నామ సప్తాహం ఏర్పాటు చేశారు. చించోలి గ్రామానికి చెందిన శివకుమార్ మహరాజ్ వీరశైవ ధర్మ విశిష్టతను వివరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

సామూహిక ఉపనయనాలు



ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్‌లోని క్షత్రీయ కల్యాణ మండపంలో క్షత్రీయ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు హజారి మదన్ మోహన్, బారడ్ గంగమోహన్ ఆధ్వర్యంలో సోమవారం సామూహిక ఉపనయనాలను నిర్వహించారు. ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్ పాల్గొని ఉపనయనాలు వేసుకుంటున్న పిల్లలను ఆశీర్వదించారు. ఆర్మూర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి 116 మంది పిల్లలు సామూహిక ఉపనయనాలలో పాల్గొన్నారు. వైద్య దినేష్, ఖాందేష్ శ్రీనివాస్, సంగీత కాందేశ్, అల్జాపూర్ రేవతి, బాదం రాజ్‌కుమార్, జనార్దన్ రాజు, దొండి ఈశ్వర్, కర్తన్ రవి, డీకే శ్రీహరి, బొబిడే గంగాకిషన్ పాల్గొన్నారు.